అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 04 జూన్ 2025 పేజీలు : 04

# అక్రమం..కట్టలు తె(ఎ)ంచుకుంటోంది..!

**- చెరువు కట్టలు ధ్వంసం చేస్తున్న అక్రమార్కులు - కొరవడిన పర్యవేక్షణ..మట్టి మాఫియా భక్షణ - నాటి పాలకులది దూరాలోచన..నేటి పాలకులది దురాలోచన..!**



అక్రమ తవ్వకాలతో చదునుగా మారుతున్న ఊరగుట్ట



రాయలచెరువులో దాచి ఉంచిన మట్టి నిల్వలు



స్థిరాస్తి వ్యాపారానికి రాచబాటగా మారుతున్న చెరువు కట్ట మట్టి

**యాడికి(తాడిపత్రి), జూన్ 3, ప్రభాతవార్త:**

"ప్రాథమిక హక్కులను సమాజమే నిర్లక్ష్యం చేస్తే ఇక ఏ చట్టమూ, ఏ పార్లమెంటు, ఏ న్యాయయంత్రాంగం వాటిని కాపాడలేవు. సామాజిక చైతన్యమొక్కటే ప్రాథమిక, ప్రాథమికేతర హక్కులన్నింటినీ పరిరక్షించగలదు. సామాజిక చైతన్యం లేనినాడు మిగతావన్నీ నామమాత్రపు ప్రతిఘటనలే అవుతాయి."-డా. బీఆర్ అంబేద్కర్. ఈ సామాజిక చైతన్యం యాడికి మండలంలోని విశాలమైన చెరువుతో అనుబంధమున్న రాయలచెరువు ప్రజలకు చాలా అవసరమనేలా పరిస్థితులు మారుతున్నాయి. రాయలచెరువు సమీప ప్రాంతాలన్నీ ముక్కారు పంటలతో పచ్చదనాన్ని పరుచుకోవాలనే దూరాలోచనతో నాటి పాలకులు ప్రజా ప్రయోజనాన్ని ఆశించి 525 ఎకరాల విస్తీర్ణంతో రెండు కొండగుట్టల మధ్యన రాయల'చెరువు'ను పటిష్ఠంగా నిర్మిస్తే నేటి అధికారులు సొమ్ములిస్తే చాలని, పాలకులు సొమ్ములొస్తే చాలనే దురాలోచనతో చెరువును చెరబడుతున్నారు. గనుల పేరుతో కొందరు, ఒండ్రుమట్టి పేరుతో ఇంకొందరు, గ్రావెల్ పేరుతో మరికొందరు నంవిశాల చెరువును కనుమరుగు చేసేస్తున్నారు. ఒండ్రు మట్టిని ఒక పద్ధతిగా కాకుండా, సొమ్ము చేసుకోవడమే పరమావధిగా ఇష్టారీతిన తోడేస్తూ, చెరువులో వన్యప్రాణులకు రక్షణగా నిలుస్తున్న విశాలమైన వృక్షసంపదను దోచేస్తూ, చెరువు చుట్టూ రక్షణగా ఉన్న గుట్టల్లోని మట్టిని కొల్లగొట్టేస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నా పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, అటవీ, జలవనరులు, గనుల శాఖ అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు. సొమ్ములిస్తే చాలనేలా ఈ శాఖల అధికారుల తీరు మారిందనే విమర్శలు మండల వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మండలంలో తన సమీపంలోని దాదాపు 12 గ్రామాలకు భూగర్భ జలాలను, 647 ఎకరాలకు ఆయకట్టు నీరందించాల్సిన రాయల'చెరువు' కనుమరుగయ్యే పరిస్థితులు కనుచూపుమేరలో కనిపిస్తున్నాయనే ఆందోళన రాయలచెరువు గ్రామపెద్దల్లో వ్యక్తమవుతోంది. ఒండ్రుమట్టి తవ్వకాలతో రైతుల మిగతా 4 లో...




# రాష్ట్రంలో జగన్ రెడ్డి.. రాప్తాడులో ప్రకాష్ రెడ్డి..కి మించిన వెన్నుపోటుదారులు లేరు

**- మీ చిల్లర రాజకీయాలు నమ్మేస్థితిలో ప్రజలు లేరు - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజం**

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ జగన్ రెడ్డి, వైసీపీ పార్టీ మాత్రమేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండటంపై ఆమె తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు నెరవేర్చిందన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజలకిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారన్నారు. వాస్తవంగా జగన్ రెడ్డి రక్తంలోనే వెన్నుపోటు ఉందని.. ఆయన తాత కాలం నుంచే ఇలాంటివి ఆకుటుంబానికి అలవాటన్నారు. కాంగ్రెస్‌ని అడ్డంపెట్టుకొని రూ.లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడన్నారు. బాబాయ్‌కి గొడ్డలిపోటు, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి ఇలా కుటుంబానికే వెన్నుపోట్లు పొడిచారన్నారు. మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమరావతి విషయంలో ఇలా అన్నింటా వెన్నుపోట్లు పొడిచింది మీరు కాదా అంటూ నిలదీశారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు. 2019ఎన్నికలలో రాప్తాడులో ప్రకాష్‌రెడ్డి మాయమాటలు చెప్పడం వల్ల ప్రజలు గెలిపిస్తే అటు సొంత పార్టీ కార్యకర్తలు, ఇటు ప్రజలను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ప్రకాష్ రెడ్డేనని ఎమ్మెల్యే సునీత అన్నారు. అధికారంలో ఉండగా.. కార్యకర్తల్ని పట్టించుకోలేదు సరికదా.. వారి భూముల్ని ప్రకాశ్ రెడ్డి కాల్ చేశాడని ఆమె ఆరోపించారు. ఇప్పుడు ఎక్కడ శవం కనిపించినా.. దానిపై రాజకీయాలు చేస్తున్నారన్నారు. జగన్ రెడ్డిని చంపాలనుకున్నారంటూ నోటికొచ్చింది మాట్లాడుతూ పార్టీలో ఇప్పుడు సానుభూతి పొందాలని చూస్తున్నారన్నారు. ప్రకాష్ రెడ్డి గురించి వాస్తవాలు చెప్పాలంటే.. సొంత పార్టీ కార్యకర్తలను అడిగితే అన్ని వివరాలు చెబుతారన్నారు. గతంలో పేరూరు జలాశయంకు నీరు తెస్తానంటూ ప్రగల్భాలు పలికి.. కనీసం ఒక్క తట్టెడు మట్టి కూడా తీయని వెన్నుపోటు దారుడు ప్రకాష్ రెడ్డి అన్నారు. ఇప్పుడు హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తుంటే.. గ్రామాల్లోకి వెళ్లి రైతుల్ని రెచ్చగొడుతున్నారన్నారు. ఈ ప్రాంతానికి కరవు వస్తుందంటూ పైశాచికంతో మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రాప్తాడులో ఏర్పాటవుతున్న జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెళ్లగొట్టి.. ఈప్రాంత ప్రజలకు వెన్నుపోటు పొడిచింది కూడా ఆయనేనన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

# కూటమి మోసాలను ఎండకట్టేందుకే వెన్నుపోటు దినం

**- ఎనీ టైం, ఎనీ ప్లేస్..నాటి, నేటి అభివృద్ధిపై చర్చకు రెడీ- దమ్ముంటే చర్చకు రండి...గోరంట్ల మండల తెలుగు తమ్ముళ్లకు సవాలు విసిరిన మాజీ మంత్రి - "పంకా" పవర్‌లోకి రాగానే..మీ ఇండ్లపై మా జెండా ఎగురవేస్తాం- కూటమి మోసాల్ని ఎండకట్టేందుకే నిరసన అంటూ వెల్లడి - నేడు వెన్నుపోటు దినం పేరుతో పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ- ప్రజలతో కలిసి అధికారులకు వినతి పత్రాల సమర్పణ - గోరంట్లలో పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ - వైసిపి జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ పిలుపు**

**గోరంట్ల, జూన్ 3 ప్రభాతవార్త**

రాష్ట్రంలో రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి విజయం సాధిస్తుందని నేడు మీరు చేస్తున్న అరాచకాలకు గుర్తుగా తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఇళ్లపై వైసిపి జెండా ఎగురవేస్తామని మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ తీవ్రస్థాయిలో తెలుగుదేశం పార్టీ శ్రేణులకు హెచ్చరికలు జారీ చేశారు. పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం వైసిపి ఆధ్వర్యంలో జరగనున్న వెన్నుపోటు దినం కార్యక్రమం పోస్టర్‌ను పార్టీశ్రేణులతో కలిసి పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ గోరంట్లలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ప్రజల మద్దతుతో జరిగే ఈ నిరసన ర్యాలీను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర ఆధ్వర్యంలో మండల పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, శ్రీసత్యసాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉషశ్రీచరణ్ మాట్లాడుతూ మిగతా 4 లో...




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఉషశ్రీచరణ్

# భూ అక్రమార్కుడు ఆదినారాయనే ...

**- నాపై ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాలు వదులుకుంటా - నా స్థాయి వ్యక్తి కాదని ఇప్పుడు దాకా ఓపిక పట్టా. - వాస్తవాలు ప్రజలకు తెలియచెప్పాలనే నోరు విప్పా. - ఆదినారాయణ భూ అక్రమాలపైన ,నాపై చేసిన భూ అక్రమ ఆరోపణ పైన సిట్టింగ్ జడ్జ్ విచారణ చేయండి. - సీఎం చంద్రబాబు ను కోరిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**అనంతపురం: జూన్ 3, (ప్రభాతవార్త బ్యూరో)**

టిడిపి నేత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మంగళవారం ముదిగుబ్బ మండలానికి చెందిన ఆదినారాయణ భూ అక్రమాలపై విరుచుకుపడ్డారు. ఆదినారాయణ భూ అక్రమాల పైన, నాపై చేస్తున్న ఆరోపణల పైన సిట్టింగ్ జడ్జితో గాని సిట్ తో గాని విచారణ జరిపించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు విజ్ఞప్తి చేశారు. నా స్థాయి వ్యక్తి కాదని ఇన్నాళ్లు ఊరుకున్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో తనపై చేస్తున్న ఆరోపణలను దృష్టిలో ఉంచుకొని ఈ విధంగా వివరణ ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఈ క్రింది విధంగా విలేకరులకు వివరించారు. ఆయన మాటల్లోనే... ఎవరి భూములు జోలికి పోవాల్సిన అవసరం లేదు. గత 30 సంవత్సరాలుగా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతున్నాను. ఏ మచ్చ లేకుండా నా సామర్థ్యంతో ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు సేవ చేస్తున్నాను. నియోజకవర్గంలో ఎవరు కష్టాల్లో బాధల్లో ఉన్నా అలాంటివారికి ఆర్థికంగా సహాయం చేస్తూ వారి కుటుంబ సభ్యుడిగా అండగా నిలుస్తున్నాను. నీతి నిజాయితీగా ఎంతో పారదర్శకంగా పనిచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అత్యంత వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనేక విద్యాసంస్థలు స్థాపించి ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించాను. నా సంస్థల ద్వారా వేలాదిమందికి ఉద్యోగాలు లక్షలాది మంది విద్యార్థులకు విద్య బోధన చేశాను. నాది ఒక వ్యవస్థ .నేను ఎంతో పద్ధతిగా ఉంటా. నేను ఎవరిజోలికి పోను . వివాదరహితుడిని. అలాంటి వాటికి నేను ఎప్పుడు దూరంగా ఉంటా. ఈ మధ్య గొడ్డుమర్రి ఆదినారాయణ అనే వ్యక్తి అనవసరంగా ఆధారాలు లేకుండా కొంతమంది నాయకులకు వాస్తవాలు చెప్పకుండా నాపై అభాండాలు వేస్తూ నా ప్రతిష్టకు కలిగించేలా చాలాసార్లు ప్రసారమాధ్యమాల ద్వారా పత్రికల ద్వారా అమాయకులను రెచ్చగొడుతున్నారు. కొంత మంది సంఘాల నాయకులకు నిజాలు చెప్పకుండా వారిని ప్రలోభ పెట్టి వాస్తవాలను మరి దాచిపెట్టి, వారితో నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారు. మా గ్లోబల్ హార్టికల్చర్ కంపెనీలో ఏడు మంది డైరెక్టర్లలో ఆదినారాయణ ఒకరు. మా కంపెనీలో మిగతా డైరెక్టర్లకు తెలియకుండా కంపెనీ నిబంధనలకు విరుద్ధంగా ఫేక్ రెజులేషన్ చేసి కంపెనీకి సంబంధించిన 100 ఎకరాల పైచిలుకు భూమి నీ తనభార్య బామ్మర్ది ,మామ ,అన్న పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మిగిలిన 6 మంది డైరెక్టర్లకు ఈ ఆదినారాయణ యాదవ్ తీవ్రమైన ద్రోహం చేశాడు. కాబట్టి కంపెనీ తరఫున డైరెక్టర్ అందరూ ఎన్ సి ఎల్ టీ కి , న్యాయస్థానానికి వెళ్లి స్టే తీసుకురావడం జరిగింది. తన బంధువులకు 100 ఎకరాల పైచిలుకు భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న ఈ కంపెనీ భూమిని ఈ ఆదినారాయణ సుమారు 26 మందికి ఈ చెల్లని భూమిని అమ్మి వారిని కూడా పూర్తిగా మోసం చేశారు. ఈ కంపెనీలో ఒక డైరెక్టర్ మాత్రమే రిజిస్ట్రేషన్ లో సంతకం చేశారు మిగతా డైరెక్టర్లు ఎవరు కూడా సంతకాలు చేయలేదు. మిగతా డైరెక్టర్ల సంతకాలు లేకుండా ఆదినారాయణ నుంచి కొన్నవారికి ఈ భూమి ఎలా చెల్లుబాటు అవుతుందని ప్రశ్నించారు. ఆదినారాయణ నుంచి మేము నష్టపోయిన భూమిని న్యాయస్థానం ద్వారా ఆ సమస్యను పరిష్కరించుకుంటాం. మాకు రావాలసిన భూమి కంటే అదనంగా ఒక సెంటు కూడా మాకొద్దు. ఈ ఆదినారాయణ నాపై భూ కబ్జాలు అంటూ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. అందులో ఒక సెంటు భూమి కాజేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా. నడిరోడ్డు మీద ప్రజలకు క్షమాపణ చెబుతా. అయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు వాస్తవాలు గమనించాలని కోరుతున్నాను. దొంగే దొంగ అన్నట్లుగా ఈ ఆదినారాయణ మా కంపెనీ భూములు అక్రమంగా అన్ లైన్ చేసుకొని తానేదో సత్యహరిచంద్రుడిలా అన్నట్లు మాట్లాడుతున్నాడు. ఆదినారాయణకు మా నుంచి ఎలాంటి మోసం జరగలేదు. ఆయనే మాకు మోసం చేశాడు తప్ప మేము ఎవరిని మోసం చేయలేదు. ఆదినారాయణ అనే వ్యక్తి మాకు మోసం చేసినా తట్టుకుంటాం కానీ ముదిగుబ్బ మండలం అడవి బ్రాహ్మణపల్లి కి చెందిన సుమారు 50 మందికి పైగా అమాయక గిరిజన రైతులకు సంబంధించిన 170 ఎకరాల ను దౌర్జన్యంగా తన పేరున, కుటుంబ సభ్యుల పేరుట బంధువుల పేరిట 1బి అడంగల్ ఆన్లైన్ పాసు పుస్తకాల్లో భూములు ఎక్కించుకొని కోట్లాది రూపాయలు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని అత్యంత ఆర్థిక లబ్ధి పొందాడు. ఇంతకంటే అన్యాయం మరొకటి ఉందా అని ప్రశ్నించారు. అదేవిధంగా అనంతపురం మండలంలోని అనంతలక్ష్మి కళాశాల ఎదురుగా సుమారు 50 కోట్లకు పైగా విలువచేసే ప్రభుత్వ భూమిని తన పేరున అక్రమంగా పొందిన మాట వాస్తవం కాదా ఈ విషయంపై అనంతపురం ఆర్డీవో విచారణలో కూడా నిజమని తేలింది నిజం కాదా? అంతేకాకుండా కియా చుట్టూ పక్కల పదుల సంఖ్యలో రైతులను బెదిరించి తన పేరుట వన్ బీ, అడంగల్ లో అన్ లైన్ చేసుకొని ఆ భూమిని అమ్మి లబ్ధి పొందిన మాట వాస్తవమా కాదా? చిలమత్తూరు మిగతా 4 లో...



మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏం చేసిందని సంబరాలు చేసుకుంటారు..?

**- శాంతియుత పద్ధతుల్లో వైసిపి ర్యాలీలు - వినతి పత్రాలు సమర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తాం**

**- ఇచ్చిన హామీలు నెరవేర్చనందునే నాలుగో తేదీన వెన్నుపోటు దిన కార్యక్రమం - మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్**




మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్తబ్యూరో**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఏం చేశారని సంబరాలు చేసుకుంటారు..? సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అమలు చేయనందుకా, ఇంటింటికి వచ్చి రేషన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిలుపుదల చేసినందుకా..? అని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ప్రశ్నించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చకుండా దగా చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాలుగో తేదీన వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు ఋణ వెల్లడించారు. మంగళవారం అనంతపురం వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడితే అమరావతి అంటున్నాడని, ఒక ప్రాంతం అభివృద్ధి పేరుతో ఇతర ప్రాంతాలను దూరంగా నెట్టివేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. సీఎంకు అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలు కనపడవా అని ఆయన ప్రశ్నించారు. గాలేరు నగరి ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదని, రాయలసీమ ఎత్తి పోతల పథకం ఊసే లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కనిపించని భయానక వాతావరణం కనిపిస్తోందన్నారు. ఇన్నాళ్లు వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారులకు సహాయం అందుతోందా..? సూపర్ సిక్స్ పథకాలు తమకు అందేది ఎన్నడూ అని ప్రజలను భయం వెంటాడుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా ఒత్తిడి తెచ్చేందుకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళన చేసేందుకు వైసిపి యత్నిస్తోందని, అందులో భాగమే జూన్ 4వ తేదీన నిరసన కార్యక్రమాలు అన్నారు. శింగనమల నియోజకవర్గానికి సంబంధించి నార్పల మండల కేంద్రంలో నాలుగో తేదీన పెద్ద ఎత్తున వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో కార్యక్రమం, ప్రజలంతా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా లక్షా40వేల కోట్ల వరకు అప్పులు చేశారన్నారు. ఏడాది కాలంలో 70 వేల కోట్ల రూపాయలు ప్రజలకు నేరుగా అందాల్సి ఉన్నా... ఒక రూపాయి మిగతా 4 లో...

# జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్యను అందించండి

**- జిల్లా కలెక్టర్‌కు ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకుల వినతి**

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలోని పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యను అందించాలని ఎపిడబ్ల్యూజెఎఫ్ నాయకులు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో పలు పత్రికలు మీడియా ఛానల్లో పనిచేసే జర్నలిస్టులు కలెక్టరేట్‌లో మంగళవారం కలెక్టర్ వినోద్ కుమార్‌ని కలిశారు. జర్నలిస్టులకు ప్రైవేటు పాఠశాలలతో ఉచిత విద్య అవకాశం కల్పిస్తు ప్రత్యకమైన సర్క్యులర్ ఇచ్చి ఉందన్నారు. అయితే గత కొన్నేళ్లుగా ఇది పూర్తి స్థాయిలో అమలుకు నోచు కోలేదన్నారు. గతంలో ఇక్కడ పని చేసిన కలెక్టర్లు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ఉచిత విద్యపై ఆదేశాలు జారీ చేసినా అది చాలా మందికి అందలేదన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పని చేస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్య జీవో అమలు కావడం లేదన్నారు. ఈ ఏడాది ఉచిత విద్యపై ఉత్తర్వులు ఇవ్వడంతో పాటు అది విధిగా అమలయ్యే విధంగా చూడాలని కోరారు . దీనిపై జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌కి ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, ఇండియన్ ఎక్స్ ప్రెస్ ప్రతినిధి సి.పి. వేణుగోపాల్, ఈనాడు సీనియర్ పాత్రికేయులు నగేష్, బిఆర్‌కె న్యూస్ ప్రతినిధి సూర్య జయప్రకాశ్, ఐ డ్రీమ్ మీడియా విజయకుమార్, ప్రజాశక్తి సుధాకర్, తిమ్మప్ప, ఎన్ టివి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏపియుడబ్ల్యూజెఫ్ నాయకులు

## మున్సిపల్ అధికారుల దౌర్జన్యం సరికాదు - ఇఒ నాగేంద్రుడు

### దుకాణాల బాడుగ స్కాం పై తడబాటు



విలేకరులతో మాట్లాడుతున్న ఇఒ నాగేంద్రుడు

హిందూపురం జూన్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని లేపాక్షి రోడ్డులో శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానానికి చెందిన స్థలంలో ఉన్న షాపులను తొలగించేందుకు మున్సిపల్ అధికారులు దౌర్జన్యం చేశారని దేవాదయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి నాగేంద్రుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అతనితో పాటు రోడ్డు పక్కన సంబంధిత జాగాలో దుకాణాలు నిర్వహిస్తున్న వారు కూడా హాజరయ్యారు. మున్సిపల్ అధికారులు షాపులు తొలగింపుకు శనివారం రాగా ఇంతవరకు దేవదాయ శాఖ భూమి అని మీరు ఏమైనా ప్రతిస్పందనగా నోటీసు ఎందుకు ఇవ్వలేదని విలేకరుల ప్రశ్నించారు. ముఖ్యంగా ఎంత ఆదాయం దుకాణాల నుంచి వస్తుందని ప్రశ్నించగా 28 షాపులకు నెల కు 36 వేల రూపాయలు వస్తుందని ఈవో చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఒక్కో షాపు నుంచి 6,000 వరకు వసూలు చేసి రికార్డుల్లో రూ. 500 నుంచి 1000 మాత్రమే చూపుతున్నారని, ఇదో పెద్ద స్కాం జరుగుతోందని విలేకరులు ఈవోను నిలదీయగా ఆయన తడబడ్డారు. ప్రధానరహదారి పక్కనఉన్న ఈ దుకాణాల నుంచి ఇంత తక్కువ డబ్బు ఎలా చూపుతున్నారని విలేకరులు ప్రశ్నల వర్షం కురిపించారు. అంతేకాకుండా షాపు ఒకరిపేరుపైఇచ్చి మరొకరు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఎలాంటి విధివిధానాలు లేకుండా షాపులు నిర్వహణ చేస్తూ.. దేవాదాయ శాఖకు అదాయానికి గండి కొడుతున్నారని అనగా సమాధానం చెప్పలేకపోయారు. మరోవైపు ఈ జాగా సంబంధించి నాగేంద్రుడు మాట్లాడుతూ 2 ఎకరాల 15 సెంట్లు దేవదాయ శాఖ దేనని అన్నారు. అయితే కొందరు ప్రైవేటు వ్యక్తులు వర్సెస్ దేవాదాయ శాఖగా ఇది కోర్టులో వ్యాజ్యం నడుస్తోందని చెప్పారు. దేవాదాయశాఖ స్థలం అయితే ఇంతవరకు దాని రక్షణగా ఫెన్సింగ్ వేయడం, బోర్డ్ నాటడం ఎందుకు చేయలేదని అనగా ఇకపై చేస్తామని అన్నారు. దుకాణ నిర్వాహకుడు రవిశంకర్ మాట్లాడుతూ తాము ఈ స్థలంలో ఉన్నందునే రక్షణ ఉందని, షాపులు తీసివేస్తే అక్రమణకు గురవుతుందన్నారు.

## మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ

### -దోమల నివారణకు ప్రజలు భాగస్వాములు కావాలి -డాక్టర్ వెంకటచిరంజీవి

లేపాక్షి, జూన్ 3 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో మలేరియా నివారణ పై డాక్టర్ వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో ఆరోగ్య, ఆశ కార్యకర్తలు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశంలో డాక్టర్ మాట్లాడుతూ వర్షాలు ప్రారంభ నేపథ్యంలో మలేరియా నివారణకు అవసరమైన సూచనలు సలహాలు అందచేశారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరిచిప్పలు, రుబ్బురోళ్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు గుడ్లు పెట్టి లార్వా దశకు రాకుండానే నాశనం చేయవచ్చని, దోమల వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. దోమల నివారణకు ఇంటి ఆవరణలో వేపాకు పొగ వేస్తే దోమలను నివారించవచ్చన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. ఎవరికైనా వరుసగా మూడు రోజులపాటు తిరిగి జ్వరం వస్తే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. మలేరియా నివారణపై విషయాలను ప్రజలకు తెలియచేసి వారిని చైతన్య పరిచే బాధ్యత మీపై వుందని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ సుబ్రమణ్యం, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఎంపిహెచ్ పిడబ్ల్యు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ వెంకటచిరంజీవి

## ప్రభుత్వ రాయితీ రైతులకు అందించాలని బ్యాంకు వద్ద ధర్నా

బ్రహ్మసముద్రం జూన్ 3 ప్రభాతవార్త




ధర్నా చేస్తున్న కన్వీనర్ శ్రీరాములు

మండలం వరిధి లోని వేప్పులపర్తి యూనియన్ బ్యాంక్ వరిధి లోని రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే వడ్డీ రాయితీని రైతుల అకౌంట్లోకి వేయాలని మంగళవారం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు బ్యాంకు ముందు ధర్నా నిర్వహించారు గతంలో క్రాప్ లోన్ రెన్యువల్ వడ్డీ మాత్రం కట్టించుకొని రెన్యువల్ చేసి ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీని రైతుల అకౌంటు లోకి జమ చేయాలని ధర్నా నిర్వహించిన కన్వీనర్ వడ్డీ మాత్రమే కట్టించుకుని రెన్యువల్ చేసుకుంటామని బ్యాంకు ఉద్యోగులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించిన కన్వీనర్ బ్యాంకు ఉద్యోగులు వడ్డీ రాయితీ రైతులకు అందించకుండా అలసత్వం వహించడం పై మంగళవారం బ్యాంకుఎదుట పెద్దఎత్తున ధర్నానిర్వహించారు స్పందించి న బ్యాంకు ఉన్నతాధికారులు జూలై నెలలో ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ రైతుల అకౌంట్లోకి జమ చేస్తామని చెప్పడంతో ధర్నా విరమించిన కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు రైతుల పట్ల బ్యాంకు ఉద్యోగులతో రైతులకు న్యాయం కోసం పోరాడిన కన్వీనర్ కు అభినందనలు తెలిపారు.

## అగళికి చేరిన పుస్తకాలు

అగళి, జూన్ 3 ప్రభాతవార్త

మంగళవారం స్టాక్ పాయింట్ నుంచి పుస్తకాలు కార్యాలయానికి చేరాయి. ఎస్ఆర్కెవిఎం స్టూడెంట్స్ కిట్స్ పంపిణీని ఎంఈఓ చంద్రశేఖర్నాయుడు ప్రారంభించారు. 19138 నోట్ పుస్తకాలు 14340 టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ చంద్రశేఖర్నాయుడు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పిల్లలకు పుస్తకాల బరువును తగ్గించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి రెండు మూడు పుస్తకాలను కలిపి ఒకే పుస్తకంలో సమాచారం ఉండే విధంగా తయారు చేసినట్లు తెలిపారు.



పుస్తకాలు చేరిన దృశ్యం

## యోగాతో మానసిక ఉల్లాసం ఎంపీడిఓ నంద కిషోర్

బ్రహ్మ సముద్రం జూన్ 3 ప్రభాతవార్త



విద్యార్థులతో యోగా చేయిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని అంబేద్కర్ గురుకుల కళాశాల యందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్రలో బాగంగా ఎంపీడిఓ నంద కిషోర్ ఆధ్వర్యంలో కళాశాల ఎన్సిసి ట్రైనర్ శ్రీమతి సంగీత శశికళ ఆధ్వర్యంలో యన్సిసి క్యాండిడేట్ బాలికలచే యోగా కార్యక్ర మం నిర్వహించబడింది యోగా అనంతరం బాలికలను ఉద్దేశించి ఎంపిడిఓ నంద కిషోర్ ప్రసంగిస్తూ యోగా నిర్వహించడం వలన శరీరానికి ఉల్లాసం జ్ఞాపక శక్తి.మనోవికాసం శరీరంలోని ప్రతిఒక్క అవయవమూ పటిష్టంగా ఉంటుందని రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుందని గుండెజబ్బులుంట కుండా నివారించవచ్చు అని తెలియచేశారు ఈకార్యక్రమంలో ఎంపీడిఓ నందకిషోర్ ఫిజికల్ డైరెక్టర్ సంగీత శశికళ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ తహశీల్దార్ ఆర్ సుమతి

బ్రహ్మసముద్రం జూన్ 3 ప్రభాతవార్త



తసిల్దార్ సుమతి

మండల పరిధిలోనే గ్రామాల యందు 65 సంవత్సరాలు పైబడి న వయోవృద్ధులకు వికలాంగులకు మంచానికి పరిమితమైనచౌక వారుచౌక దుకాణాని కివచ్చి సరుకులు తీసుకోవలసిన అవస రంలేదని చౌక దుకాణాలలో సరిపడా సరుకులు అందుబాటులో ఉన్నాయని కార్డుదారులు ఎవరు నిరుత్సాహపవలసిన అవసరం లేదని ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు 65సంవత్సరాలు పైబడిన కార్డుదారులకు స్టోర్ డీలర్ ఇంటి దగ్గరికి వచ్చి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తారని కావున కాగిదారులు పై సమస్యను గుర్తుంచుకోవాలని బ్రహ్మసముద్రం తాసిల్దార్ సుమతి ప్రజలకు తెలియజేశారు.

## గృహ నిర్మాణం పై అవగాహన సదస్సు

బ్రహ్మసముద్రం జూన్ 3 ప్రభాతవార్త



సమీక్ష సమావేశంలో ఎంపీడీవో

సముద్రం మండల కేంద్రం లో నీ మండల పరిషత్ కార్యాల యం నందు ఎంపి డి ఓ నంద కిషోర్ ఆధ్వర్యం లో కలెక్టర్ గారి ఆదేశాల మేరకు యంజియన్ఆర్ ఈజిఎస్ గృహనిర్మాణం యొక్క 90 రోజులపై డిఈ విజయభాస్కర్ శ్రీమన్నారాయణ. ఏఈ జయచంద్రల స్వయంలో గత90రోజులకాలంలో గృహనిర్మా ణంపై అధికారులు సాధించిన ప్రగతి మును ముందు ఏమిచేయాలనే విషయంపై అవగాహన పై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నంద కిషోర్.హౌసింగ్ డిఈ విజయభాస్కర్ ఏఈ జయచంద్ర. ఎపీఓ విజయచంద్రరాజు ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు రేషన్ పంపిణీ చేసిన మండల కన్వీనర్



రేషన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం జూన్ 3 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం ఎర్రడికేరా గ్రామంలో కళ్యాణదుర్గం శాసనసభ్యులు ఆమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రం మండలం పార్టీ కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో చౌక ధ్యానపు డిపోలో రేషన్ సరుకుల కోసం 65 సంవత్సరాలు పైబడిన వారు, వికలాంగులు, మంచానికి పరిమితమైన కార్డు దారులు చౌక దుకాణాలకు రావలసిన అవసరం లేదని వారికి ఇంటివద్దకే డీలర్వచ్చి నిత్యావసర సరుకులు అందిస్తారని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో డీలర్ అధ్యక్షుడు మల్లి ఎర్రడికేర గ్రామం అధ్యక్షుడు రామకృష్ణ,షఫీ డీలర్ పరమేష్ ,వసంత్ ,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్,దాదా పీర్, నాగరాజు,లింగప్ప, తిప్పేస్వామి, శివలింగప్ప, గురుస్వామి వెంకటేశులు,తిమ్మప్ప, తిప్పేస్వామి, నరసక్క, మాజీ డీలర్ వెంకటేశులు, లింగరాజు, వన్నూరు స్వామి, నిన్నప్ప, కోడిపల్లి మల్లీ,కోడిపల్లి గ్రామ అధ్యక్షుడు.రవి, ఆయకట్ట సర్పంచ్ పరమేష్ ఉప సర్పంచ్ వన్నూరు స్వామి ,నరసింహులు స్కూల్ చైర్మన్ మంజునాథ్ ,అలాగే టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## శ్రీనివాసులు కుటుంబానికి జనసేన అండ



చెక్కు అందచేస్తున్న ఎంఎల్సి నాగబాబు

చిలమత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త

మండలంలోని మొరంపల్లి గ్రామానికి చెందిన క్రియాశీలక జనసేన కార్యకర్త శ్రీనివాసులు ప్రమాదవశాత్తు మృతి చెందారు. ఈ ఘటనపై తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేసిన జనసేన పార్టీ ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5 లక్షల రూపాయల పరిహారం అందించింది. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఎంఎల్సి నాగబాబు చేతుల మీదుగా ఈ సాయం అందచేశారు. కార్యకర్తలు కేవలం పార్టీ బలమే కాకుండా కుటుంబ సభ్యులని నమ్మే జనసేనాని పవన్కళ్యాణ్ ఆలోచనలే ఈ ప్రమాద బీమా పథకానికి ప్రేరణ అని ప్రతి కార్యకర్తకు బాసటగా నిలవాలనే సంకల్పంతో పార్టీ ఈ బాధ్యతను తీసుకుందని జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, మండల అధ్యక్షుడు చిన్న ప్రవీణ్ పాల్గొన్నారు.

## అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

డి. హిరేహాళ్, జూన్ 3, ( ప్రభాతవార్త )



చౌక ధాన్యం దుకాణంలో తనిఖీ చేస్తున్న తహసిల్దార్ మునివేలు

చౌక ధాన్యం దుకాణాల్లో డీలర్లు అవకతవకులకు పాల్పడితే పాలనాపరంగా కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ మునివేలు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం ఆయన డి. హిరేహాళ్ మండల కేంద్రంలో చౌక ధాన్యపు దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారుల బియ్యం కార్డులను, నిత్యాసర పంపిణీ తూకాలను తనిఖీ చేశారు. ముందుగా నిత్యావసర సరుకుల కోసం చౌక ధాన్యం దుకాణం కు విచ్చేసిన లబ్ధిదారుల బియ్యం కార్డులను పరిశీలించి సక్రమంగా ఉన్నాయా లేదా అన్న అంశాలను లబ్ధిదారులను విచారించి పలు వివరాలు తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన లబ్ధిదారులకు చౌక ధాన్యం దుకాణం డీలర్లు నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అన్న అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తూకాలు తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని 1వ, 21వ చౌక ధాన్యం దుకాణాలను ఆయన తనిఖీ చేసి ఆ డీలర్లకు నిత్యావసర సరుకుల పంపిణీలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి లబ్ధిదారులకు న్యాయంగా పంపిణీ చేయాలని సూచించారు. నిత్యావసర సరుకుల తూకాల్లో ఎలాంటి చిన్న పొరపాట్లు జరిగినా మీరే బాధ్యులని లబ్ధిదారుల నుండి తమకు ఫిర్యాదులు అందితే ఉపేక్షించేది లేదని ఈ విషయం మండలంలోని చౌక ధాన్యపు డీలర్లు దృష్టిలో ఉంచుకొని నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

### -హనుమాన్ స్టోర్ సీజ్

గుత్తి, జూన్ 3 ప్రభాతవార్త



విజిలెన్స్ అధికారులు తనిఖీ చేస్తున్న దృశ్యం

పట్టణంలో మంగళవారం విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చౌక ధాన్యపు డిపోలను పరిశీలిం చారు. బిసికాలనీలో వున్న స్టోర్ నెంబర్ 120057 ను పరిశీలించారు. అదేవిధంగా హనుమాన్ స్టోర్ 120008ను తనిఖీ చేశారు. నిర్దేశించిన కోటా నిల్వ కంటే అధికంగా 46 చక్కెర ప్యాకెట్లు నిల్వ వున్నట్లు గుర్తించి స్టోర్ను సీజ్ చేశారు. ఈ మేరకు విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేసి రెవెన్యూ శాఖకు అప్పగించారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెంకటప్రసాద్, వ్యవసాయాధికారి వాసు, విఆర్ఓ ఆదినారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అభిషేక్ను తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు

డి. హిరేహాళ్, జూన్ 3, ( ప్రభాతవార్త)




విద్యార్థి అభిషేక్ను తండ్రి శరభయ్య కు అప్పగించిన ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి

తండ్రి మందలించాడని ఇంటి నుండి వెళ్లిపోయిన పదవ తరగతి విద్యార్థి అభిషేక్ ను ఎస్ ఐ గురు ప్రసాద్ రెడ్డి తండ్రి శరభయ్య కు మంగళవారం పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఎస్సై అందించిన వివరాల మేరకు డి. హిరేహాళ్ మండలం మురడి గ్రామానికి చెందిన శరబయ్య గత రెండు రోజుల క్రితం పదవ తరగతి చదువుతున్న తన కుమారుడు అభిషేక్ ను మందలించడం జరిగిందన్నారు. మనస్థాపకు గురైన ఆ అబ్బాయి ఇంటి నుండి వెళ్లిపోవడం జరిగిందని, తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సరిహద్దులోని కర్ణాటక ప్రాంతంలోని పలువురికి సమాచారం అందించడం జరిగిందన్నారు. కర్ణాటక ప్రాంతం సండూరు పట్టణ శివారులో ఉన్నాడని తమకు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి వెళ్లి అబ్బాయిని పట్టుకొచ్చి తండ్రికి అప్పగించడం జరిగిందని ఎస్సై చెప్పారు.

## ధర్మవరంలో జూన్ 21 తరువాత మంత్రిసత్యకుమార్ యాదవ్ పాదయాత్ర...!

ధర్మవరం, జూన్ 3(ప్రభాతవార్త)



మంత్రి సత్య కుమార్ యాదవ్ ఫైల్ ఫోటో

పట్టణంలో ఈనెల 21 తరువాత రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాదయాత్ర చేపట్టనున్నట్టు మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీశ్బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రిసత్యకుమార్ ధర్మవరంలో పాదయాత్ర చేయాలని నిర్ణయించుకు న్నారు. అయితే జూన్ 4న సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఈనెల 21న రాష్ట్ర ప్రభుత్వం అధికారిక కార్యక్రమం అంతర్జాతీయ యోగా దినోత్సవంలో మంత్రి పాల్గొనున్న నేపథ్యంలో పాదయాత్రను 21వతేదీ తరువాత ప్రారంబించనున్నట్టు కార్యాలయ ఇన్చార్జ్ తెలిపారు. పాదయాత్రలో ప్రజల ఇంటి వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగితెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అభివృద్దే ధ్యేయంగా ముందుకు తీసుకువెళ్లడం పాదయాత్ర ఉద్దేశ్యమన్నారు.

## హాస్టల్లో సమస్యలను పరిష్కరించండి -ఏఐఎస్ఎఫ్



కనేకల్లు, జూన్ 03 ప్రభాతవార్త : రాష్ట్రంలో నేటినుంచి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని రాయదుర్గం నియోజకవర్గం ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు శశి కుమార్ డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాయదుర్గం అధ్యక్షులు శశికుమార్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కనేకల్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసేమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా విద్యార్థులకు తాగునీటి సదుపాయం గదులలో లైట్లు ఫ్యాన్లు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరుతున్నాము అన్నారు. విద్యార్థులకు ట్రంకు పెట్టెలు పుస్తకాలు బట్టలు, సకాలంలో అందించాలని గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్ కుక్ అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కారానికై పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఏడాదంతా ప్రజలను వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నారు..!

### -మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీద్దాం-వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో జగన్ ఏడాది కాలంలోనే 80శాతం హామీల అమలు-'వెన్నుపోటు దినం'కు వైఎస్సార్సీపీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలి -ఎమ్మెల్సీ, రాష్ట్ర శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, జూన్ 3 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి చంద్రబాబు కల్లిబొల్లి కథలు చెబుతున్నారనిఎన్నికల సమయంలో అబద్ధపు హామీలుఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని గాలికి వదిలేసి మహిళలు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలను వెన్నుపోటు పొడిచారని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఒకప్రకటన విడుదల చేశారు. జూన్ 4న బుధవారం వెన్నుపోటు దినంగా పరిగణిస్తూ వైఎస్సార్సీపీఅధినేత వై.ఎస్.జగన్మోహన్రెడ్డి పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో 3 పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వంగా ఏర్పడ్డాయని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్-6 హామీల అమలుపై దృష్టి పెట్టకపోగా ఏడాది పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఏడాది కావస్తున్నా ఒక్క హామీను కూడా అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో 65 లక్షల మందికిపైగా పింఛన్లు అందిస్తుంటే ఏడాదిలోనే 3.5 లక్షల పింఛన్లను కోత పెట్టారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మే నెలలో తల్లికి వందనం ఇస్తామన్నారని మే నెలపోయి జూన్ వచ్చినా అతీగతీ లేదన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఆర్థిక సాయం గురించి కూడా పెదవి మెదపని పరిస్థితి నెలకొందన్నారు. ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామన్నారని కానీ దాని గురించి మాట్లాడటం లేదన్నారు. నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి ఊసే లేదని ఎద్దేవా చేశారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక మహిళలు, రైతులను రుణమాఫీ పేరుతో మోసం చేశారని ఇప్పుడు సూపర్-6 హామీలు ఇచ్చి అమలు చేయకుండా వెన్నుపోటు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. ప్రతి సభలోనూ రాష్ట్రఆర్థికపరిస్థితి బాగాలేదు, ఏంచేయాలో అర్థం కావడంలేదంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ వచ్చే నాలుగేళ్లలో అభివృద్ధి, సంక్షేమాన్ని అందించలేమని చెప్పకనే చెబుతున్నారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి విమర్శించారు. గతంలో వై.ఎస్.జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 80శాతం హామీలను అమలుచేసి ఐదేళ్లలో ఏకంగా 2.72 లక్షల కోట్లను డీబీటీ ద్వారా పేదలకు అందించారన్నారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయకపోతే చంద్రబాబు చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. చంద్రబాబు నయవంచనను గుర్తుచేస్తూ నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నామని అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి పిలుపునిచ్చారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ ప్రవీణ్కుమార్

గుంతకల్లు, జూన్ 3 ప్రభాతవార్త

జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు మండలంలోని రౌడీషీటర్లకు మంగళవారం కసాపురం పోలీస్స్టేషన్లో రూరల్ సిఐ ప్రవీణ్కుమార్ కౌన్సి లింగ్ ఇచ్చారు. అల్లర్లు, గొడవల జోలికి వెళ్లకుండా ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి పిల్లలను ఉన్నత చదువులు చదివించి సమాజంలో గౌరవంగా బ్రతకాలని సిఐ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటస్వామి పాల్గొన్నారు.

## నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



కిషోర బాలికలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుంతకల్లు, జూన్ 3 ప్రభాతవార్త

చిన్న తనము నుండే కిషోర బాలికలు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా బాలల సంరక్షణ సమితి అధ్యక్షురాలు రమాదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని బెంచి కొట్టాల వీధి అంగన్వాడి కేంద్రంలో కౌమారదశలో నాయకత్వం, సాధికారత ప్రాముఖ్యతలపై ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.పుష్పావతి ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ వేసవి సెలవులు దృష్ట్యా మే 2 నుండి జూన్ 10 వరకు బాలికలకు వివిధ అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వం కిషోర బాలికల సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడివర్కర్ సుంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన మున్సిపల్ ఉద్యోగికి ఘన సన్మానం

గుత్తి, జూన్ 3 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీలో సుదీర్ఘ కాలం పాటు బిల్ కలెక్టర్గా విధులు నిర్వహించి ఇటీవల గుంతకల్లుకు బదిలీ అయిన చంద్రశేఖర్ స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడంతో ఆయనను మంగళవారం గుత్తిలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువులలు పూలమాలలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిఎస్పి హొన్నూరుసాహెబ్, రిటైర్డ్ డిఎల్పిఒ నరసింహారెడ్డి, రిటైర్డ్ ఇఒ మధుసూదన్రెడ్డి,, విజయ్, పెన్షనర్ల సంఘం నాయకులు షెక్షావల్లి, కుళ్లాయిబాబు, సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్సుబాన్, అయూబ్బాష, గోవిందరాజులు, మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.



పదవీ విరమణ ఉద్యోగిని ఘనంగా సత్కరిస్తున్న దృశ్యం

03ATP03_03ATP03.qxd 03-06-2025 PM 11:16 Page 1



# యోగాంధ్ర కాంపిటీషన్స్ విస్తృతంగా నిర్వహించాలి

**- చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ వేగంగా చేపట్టాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

అనంతపురం కలెక్టరేట్, జూన్ 3 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం సాయంత్రం యోగాంధ్ర కార్యక్రమం, ప్రజా పంపిణీ వ్యవస్థ, హౌసింగ్, ఎన్ఆర్ఈజీఎస్, వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే, తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, ఆయా శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, మండల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. యోగాంధ్ర కాంపిటీషన్స్ విస్తృతంగా నిర్వహించాలన్నారు. వచ్చే నాలుగు రోజులకు సంబంధించి కాంపిటీషన్స్ షెడ్యూల్ తయారు చేయాలని, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలు షెడ్యూల్ ప్రకారం మండల స్థాయి కాంపిటీషన్స్ నిర్వహించాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ఇప్పటివరకు జిల్లాలో 51 శాతం పూర్తయిందని, సరుకుల పంపిణీని వేగవంతం చేయాలన్నారు. జిల్లాలోని కంబదూరు మండలంలో 32.93 శాతం మాత్రమే సరకుల పంపిణీ పూర్తయిందని, వెనుకబడిన మండలాలోనఅత్యవసరాల పంపిణీలో వేగం పెంచాలన్నారు. జిల్లాలో 182 షాపుల్లో ఎలాంటి లావాదేవీలు జరగలేదని, మండల తహశీల్దార్లు, సిఎస్‌డిటిలు తనిఖీ చేసి వాటిలో లావాదేవీలు జరిగేలా చూడాలన్నారు. ప్రతినెలా 1వ తేదీ నాటికి ప్రతి చౌక దుకాణాలకు సరుకులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీకి సంబంధించి గంటకొకసారి నివేదిక అందించాలని ఆదేశించారు. హౌసింగ్ పరిధిలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు అధికారులు దృష్టి పెట్టాలన్నారు. జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కింద 1.50 లక్షల మొక్కలు నాటాలన్నారు. జిల్లాలో 2,354 ఫారంపాండ్లు పూర్తి చేయడం జరగగా, వాటి పరిధిలో 37 వేల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సంస్థల్లో 100 మొక్కలు చొప్పున నాటేలా చూడాలని, ప్రతి మండలంలో 5 వేల మొక్కలు నాటేలా కార్యచరణ ప్రణాళిక వుండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిపిఓ నాగరాజునాయుడు, హౌసింగ్ పిడి శైలజ, జిల్లా టూరిజం అధికారి జయకుమార్‌బాబు, డ్వామా పిడి సలీంబాష, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, జెడ్‌పి సిఇఒ రామసుబ్బయ్య, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిఎస్ఒ వెంకటేశ్వర్లు, జిఎస్‌డబ్ల్యుఎస్ కోఆర్డినేటర్ ధనుంజయ్, డిఆర్‌డిఏ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డాక్టర్ భాస్కర్, డాక్టర్ లాల్యా నాయక్, యోగా గురువు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# రైతులు నూతన సాంకేతిక పద్ధతులు పాటించాలి

**- తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు రాబట్టాలి**
**- జిల్లా వ్యవసాయ అధికారిని యు.ఉమా మహేశ్వరమ్మ**

శింగనమల, జూన్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో వికసిత్‌కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం పంటల సాగులో నూతన పద్దతులు, మెలుకువలు, ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ, పథకాలు నూతన సాంకేతికతను తెలియజేసి పాటించేలా చేయడం అని జిల్లా వ్యవసాయ అధికారిని యు.ఉమామహేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారిని, కెవికె రెడ్డిపల్లి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.మల్లేశ్వరిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి సాగులో మెలుకువలు, వరి రకాలు, ఖాళీబాటలు, కలుపు మందుల పిచికారి, భూ సార పరీక్షలు, వాటి ఉపయోగాలు, కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పిఎం కిసాన్ గురించి తెలియజేశారు.

ప్రస్తుతం రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ, ఎరువుల సరఫరా, రైతు విశిష్ట సంఖ్య నమోదు, భూ సార పరీక్షలు, ఖరీఫ్ పంటల సాగులు, వివరాలు, వికసిత్ కృషి, సంకల్ప అభియాన్ ద్వారా రైతులు నూతన సాంకేతికత పద్దతులు పాటించి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే విధంగా రైతులకు సూచించారు. అలాగే వేరుశనగలో ట్రైకోడర్మా జీవ ఎరువులతో విత్తన శుద్ధి, వాటి ఉపయోగాలు, వాటిని ఎలా నివారించాలి అని తెలియజేశారు. పాడి పశువుల పెంపకం, వ్యాధుల నివారణ గురించి డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి రైతులకు తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ రైతులకు వికెఎస్ఎ గురించి, వాటి ప్రత్యేకత గురించిరైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.భార్గవి, డా.రాజన్న, డా.జి.శశికళ, డా.రఘుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారిని యు.ఉమా మహేశ్వరమ్మ



రైతులకు సూచనలు ఇస్తున్న కెవికె డా.మల్లేశ్వరి

# మాదిగలకు అన్యాయం చేసిన సర్వేయర్‌ను కఠినంగా శిక్షించాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త

మాదిగలకు అన్యాయం చేసిన సర్వేయర్‌ను కఠినంగా శిక్షించాలని బిసిఆర్ దాస్, జిల్లా ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్, జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు, యంఆర్‌పిఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌లు పేర్కొన్నారు. మంగళవారం వారు తమకు జరిగిన అన్యాయం గురించి కలెక్టర్‌కు విన్నవించి, వినతిపత్రం అందజేశారు.

అనంతరం వారు తెలియజేస్తూ.. అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం తహాశీల్దార్ కార్యాలయంలో ప్రస్తుతం పని చేస్తున్న సర్వేయర్ ప్రతాప్‌రెడ్డి గతంలో అనంతపురం తహాశీల్దార్ ఆఫీస్‌లో పని చేసేటప్పుడు, ప్రభుత్వం వారు యంఆర్‌పియస్ కార్యకర్తలకు సీలింగ్ భూమి ని 278 మందికి పట్టాలు ఇచ్చారు. అయితే సర్వేయర్ ప్రతాప్‌రెడ్డి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో వారి కుటుంబం, మాదన్న, అర్జునప్ప, లింగమయ్య, శీనలకు అనుకూలంగా మూడుసార్లు సబ్ డివిజన్ మార్చి మాదిగలకు అన్యాయం చేసిన క్రమంలో, ప్రభుత్వ ఉద్యోగి అయివుండి ప్రభుత్వమే తప్పు చేసినట్లుగా చూపించి, మాదిగలు శిక్ష అనుభవించేలా తప్పు సర్వేయర్ ప్రకాష్‌రెడ్డిది, ప్రభుత్వం వారిది, అయితే శిక్ష మాత్రం వైసిపి ప్రభుత్వంలో అనుభవించినందున వెంటనే సర్వేయర్ ప్రతాప్‌రెడ్డిపై అనంతపురంలో పని చేస్తున్నప్పుడు ఎన్ని అక్రమాలు చేశాడో విచారణ చేయించి అదే విధంగా డబ్బుకు గడ్డి తిని మాదిగలకు అన్యాయం చేసిన సర్వేయర్ ప్రతాప్‌రెడ్డిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలని లేని పక్షంలో ప్రజాస్వామ్య బద్ధంగా నిరంతర ఆందోళన కార్యక్రమాలు జిల్లా నుంచిరాజధాని వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో రాజీ ఉండరాదు

**- ఎక్కడ లోపదోషాలు లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలి**
**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

అనంతపురం కలెక్టరేట్, జూన్ 3 ప్రభాతవార్త

పెన్షన్ల పంపిణీలో ఎలాంటి రాజీ వుండరాదని, సచివాలయ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో పెన్షన్ల పంపిణీలో ఫీడ్ బ్యాక్‌పై వెనుకబడిన మండలాల సచివాలయ ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ విషయమై సచివాలయ ఉద్యోగులు మనస్సాక్షితో సరైన విధంగా పని చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ సమయంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించి రియాలిటీ చెక్ చేస్తామని, ఎక్కడైనా నిర్లక్ష్యంగా వుంటే చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను ఖచ్చితంగా అందించాలని, ఎవరైనా చెట్టు కింద ఇస్తే చర్యలు తీసుకుంటామని, పెన్షన్ ఇచ్చేటప్పుడు డబ్బు తీసుకోవడం వుండరాదని, గ్రామస్థాయి అధికారులు చేసే పనులను చక్కగా చేసేలా డిఆర్‌డిఏ పిడి, డిపిఓలు దృష్టి పెట్టాలన్నారు. వచ్చే నెల 1వతేదీ ఇచ్చే పెన్షన్లను తాను తనిఖీ చేస్తానని, అలాంటి సమయంలో నిర్లక్ష్యంగా వుంటే సంబంధిత ఎంపిడిఒలు, మున్సిపల్ కమీషనర్లు, డిపిఓ, డిఆర్‌డిఏ పిడిలపై చర్యలు వుంటాయన్నారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో సరైన విధంగా పని చేస్తే ఎలాంటి చర్యలు వుండవని, ఎలాంటి రాజీ లేకుండా బాగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజునాయుడు, ఎంపిడిఒలు, సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



పాల్గొన్న అధికారులు, సచివాలయాల ఉద్యోగులు

# గో రక్షణ చట్టాలు కఠినంగా అమలు చేయాలి

అనంతపురం కల్చరల్, జూన్ 3 ప్రభాతవార్త

హిందువులకు ఆరాధ్య దైవమైన సకల దేవతలకు నిలయంగా భావిస్తూ నిత్యం పూజ చేసే గోమాతకు రక్షణ లేకుండా పోయింది. గోవధ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా గోరక్షా ప్రముఖ్ సోమశేఖర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య, ఉపాధ్యక్షులు రమణబాబు, జిల్లా కార్యదర్శి విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారికి, జిల్లా ఎస్పీ గారికి గోరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గో సంరక్షణ చట్టం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో 1971లో అమలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ అమలులో ఉంది. గో సంరక్షణ చేస్తున్న వాటికి ప్రత్యేక రక్షణ కల్పించాలి. గోవధ శాలలను మూసివేయాలి. బక్రీదు, ఇతర ముస్లింల పండగలకు గోవధలను చేస్తున్నారు. వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేవాదాయ శాఖ వారు ప్రతి దేవాలయాలను గోసంరక్షణలో ఏర్పాటు చేయాలన్నారు. ముస్లింల పండగలప్పుడు వాహనాలలో గోవులను, ఎద్దులను లేగ దూడలను తరలిస్తున్న వాహనాలను సీలు చేసి వాహన యజమానికి జరిమానాలతో పాటు జైలు శిక్ష లాంటి కఠిన చర్యలను చేయాలన్నారు. ప్రతి జిల్లాలోనూ చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేసి గోవులను తరలిస్తున్న వాహనాలపై ఉక్కు పాదం మోపాలన్నారు. ప్రభుత్వం అనుమతులు లేని కబేళాలను మూసివేయాలన్నారు. దేవాలయాలలో గోవుల వేలం పాటలో అన్యమ తస్తులకు పాటలో పాల్గొనకుండా చేయాలన్నారు. జిల్లా అధికారులు పోలీసు శాఖకూ సంరక్షణ, విశ్వహిందూ పరిషత్‌లతోపాటు మరిన్ని సంస్థలు పండగ రోజున గోవుల ను తరలించే వాహనా లపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న విశ్వహిందూ పరిషత్ నేతలు

# స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఖాళీలు19 కాదు 230 పెంచాలని 6వ రోజు ధర్నా

అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతులపై హైకోర్టులో వేసిన కేసు పరిష్కారం కావడంతో 2023 జనవరి 26 నుండి ఏప్రిల్ 30 వరకు 3 నెలల పైగా రూ.2500 గౌరవ వేతనంతో తాత్కాలిక పద్ధతిలో స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ టీచర్స్‌గా పనిచేసిన సెకండరీ గ్రేడ్ టీచర్స్‌కు ఇంగ్లీష్ టీచర్స్ పదోన్నతులు ఇవ్వాలని అనంతపురం డిఈఓని మంగళవారం ఇంగ్లీష్ ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా వారు గాంధీ విగ్రహానికి వినతిని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేవలం 19 ఖాళీలు మాత్రమే ఉన్నాయని చెప్పడంపై ఆందోళన చెందిన ఉపాధ్యాయులు 2023లో తాత్కాలిక పద్ధతిలో ఇచ్చిన 230 స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ పదోన్నతుల ఖాళీలను తేల్చాలని వారు డిమాండ్ చేశారు. అనంతపురంలోని శారద నగరపాలక బాలికోన్నత పాఠశాలలో 6వ రోజున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పదోన్నతుల జాబితాలోని సీనియర్ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు జి.సూర్యుడు, కోనంకి చంద్రశేఖర్, జయపాల్ నాయుడు, నరసింహులు, యుటిఎఫ్ జిల్లా నాయకులు లింగమయ్య, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఫీ ఉద్దీన్, అంజినాయక్, ఆప్టా జిల్లా నాయకులు గోపాల్‌రెడ్డి, పీరు నాయక్, వన్నార్‌రెడ్డి, సి.సూర్యనారాయణ, ఓబిరెడ్డి, ఆదినారాయణ, బి.సూర్యనారాయణ, నరసింహారెడ్డి, మురళి, భాస్కర్, మధుసూదన్ ధర్నా శిబిరానికి వచ్చి మద్దతు ఇచ్చి ప్రసంగించిన వారు ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, యుటిఎఫ్ జిల్లా నాయకులు గోవిందరాజులు, ఏపీటీఎఫ్ 1938 నాయకులు శ్రీనివాసులురెడ్డి, సత్యప్రసాద్, ఎపిపిటిఎ జిల్లా ఆర్థిక కార్యదర్శి శంకరమూర్తి ధర్నాలో పాల్గొన్నవారు సురేష్, పీజీ లక్ష్మీనారాయణ, ఆదిశేషయ్య,నాగరాజు మధు,ఆరుడప్పా, రమేష్, బి.శేషగిరి, శ్రీరాములు, ధనలక్ష్మి, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# గుమ్మేపల్లి గ్రామ పంచాయితీ సమస్యలను పరిష్కరిస్తాం - ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జూన్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి, కల్లుమడి గ్రామాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఎంపిడిఓ భాస్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీందర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గుమ్మేపల్లి గ్రామంలో గ్రామ సర్పంచు దేగల లలితమ్మ, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి వారితో కలిసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గుమ్మేపల్లి గ్రామంలో బిసి కాలనీలో నెలకొన్న నీటి సమస్యను గుర్తించారు. అలాగే గుమ్మేపల్లి, ఏకుల నాగేపల్లి గ్రామాల్లో అర్ధాంతరంగానిలిచిపోయిన గ్రామలను పరిశీ లించారు.

అనంతరం ఎంపిడిఓ భాస్కర్ మాట్లాడుతూ.. గుమ్మేపల్లి పంచాయితీలోఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉండటంతో నీటిని పరిశీలన కొరకు ల్యాబ్‌కు పంపినట్లు, గ్రామంలో నెలకొన్న సమస్య లను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, అంతేకాకుండా మండల సర్వ సభ్య సమావేశంలో గ్రామంలోని సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి నాగరాజు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ఏఈ ఓబిరెడ్డి, దేగల శ్రీనివాసులు పాల్గొన్నారు.



అర్ధాంతరంగా ఆగిన అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ భాస్కర్



గుమ్మేపల్లిలో సమస్యలను తెలుసుకుంటున్న ఎంపిడిఓ భాస్కర్

# పిఎంశ్రీ ద్వారా పాఠశాలల్లో సమగ్ర అభివృద్ధి - సమగ్ర శిక్ష ఏపీసి శ్రీమతి టీ.శైల

అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త

ఎంపికైన పాఠశాలల్లో నిధులను సద్వినియోగం చేసుకొని సమగ్ర అభివృద్ధి చేయాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ టీ.శైలజ పేర్కొన్నారు. స్థానిక జిల్లా సైన్స్ సెంటర్లో మంగళవారం ఎంఈఓ 2, ఇంజనీర్లు, పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి టీ.శైలజ, రాష్ట్ర పరిశీలకులు సురేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశీలకులు సురేష్ కుమార్ పీఎంశ్రీ పథకం గురించి, పాఠశాలల్లో దీనికి సంబంధించిన విభాగాలను ఎలా ఏర్పాటు చేయాలో ప్రొజెక్టర్ ద్వారా ఎంఈఓలకు వివరించారు. ఏపీసి శైలజ మాట్లాడుతూ.. మండల విద్యాధికారులు స్కూల్ గ్రాంటు, ఎమ్మార్సీ గ్రాంట్, సిఆర్సి గ్రాంట్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం పాఠశాలల సమగ్ర అభివృద్ధి కోసం పీఎం శ్రీ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, ఇందులోని అన్ని విభాగాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ పథకంలో భాగంగా అటల్ టింకరింగ్ ల్యాబ్, క్రీడా మైదానాల ఏర్పాటు, డిజిటల్ బోధన కోసం కంప్యూటర్ ల్యాబ్, పరిశుద్ధ నీటి కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు వంటి సౌకర్యాల ద్వారా విద్యార్థులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. అనంతరం పీఎంశ్రీ పాఠశాలల్లో జరుగుతున్న నిర్మాణ పనుల స్థితి, యాప్‌లో తలెత్తే సాంకేతిక సమస్యలు వాటి పరిష్కారం, భారత్ స్కౌట్ గైడ్స్ విభాగం ఏర్పాటు గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మహమ్మద్ ఇక్బాల్, డీఈ జయరాములు, ఏపీవో నారాయణ స్వామి, టీసీఎస్ సాంకేతిక నిపుణులు రాజు, తదితరులు పాల్గొన్నారు.



ప్రొజెక్టర్ ద్వారా ఎంఈఓలకు వివరిస్తున్న దృశ్యం

# గో రక్షణ చట్టాలు కఠినంగా అమలు చేయాలి

అనంతపురం కలెక్టరేట్ జూన్ 3 ప్రభాతవార్త

హిందువులకు ఆరాధ్య దైవమైన సకల దేవతలకు నిలయంగా భావిస్తూ నిత్యం పూజ చేసే గోమాతకు రక్షణ లేకుండా పోయింది. గోవధ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా గోరక్షా ప్రముఖ్ సోమశేఖర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య, ఉపాధ్యక్షులు రమణబాబు, జిల్లా కార్యదర్శి విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ గారికి, జిల్లా ఎస్పీ గారికి గోరక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గో సంరక్షణ చట్టం ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో 1971లో అమలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ అమలులో ఉంది. గో సంరక్షణ చేస్తున్న వాటికి ప్రత్యేక రక్షణ కల్పించాలి. గోవధ శాలలను మూసివేయాలి. బక్రీదు, ఇతర ముస్లింల పండగలకు గోవధలను చేస్తున్నారు. వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేవాదాయ శాఖ వారు ప్రతి దేవాలయాలను గోసంరక్షణలో ఏర్పాటు చేయాలన్నారు. ముస్లింల పండగలప్పుడు వాహనాలలో గోవులను, ఎద్దులను లేగ దూడలను తరలిస్తున్న వాహనాలను సీలు చేసి వాహన యజమానికి జరిమానాలతో పాటు జైలు శిక్ష లాంటి కఠిన చర్యలను చేయాలన్నారు. ప్రతి జిల్లాలోనూ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి గోవులను తరలిస్తున్న వాహనాలపై ఉక్కు పాదం మోపాలన్నారు. ప్రభుత్వం అనుమతులు లేని కబేళాలను మూసివేయాలన్నారు. దేవాలయాలలో గోవుల వేలం పాటలో అన్యమతస్తులకు పాటలో పాల్గొనకుండా చేయాలన్నారు. జిల్లా అధికారులు పోలీసు శాఖ కూ సంరక్షణ, విశ్వహిందూ పరిషత్ లతోపాటు మరిన్ని సంస్థలు పండగ రోజున గోవులను తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు.

# బీసీల జోలికొస్తే ఖబడ్దార్

అనంతపురం కల్చరల్, జూన్ 3 ప్రభాతవార్త

అగ్రకుల దురహంకారంతో బిసి నాయకుడు గుడ్డ మరి ఆదినారాయణ యాదవ్ జోలికి వచ్చిన మా ఆగ్రహావేషాలు చవిచూడాల్సి వస్తుందని బీసీలు తలుచుకుంటే ఏమైనా చేస్తామని వారు హెచ్చరించారు. మంగళవారం అనంతపురం నగరం రాంనగర్‌లో యాదవ కళ్యాణమండపంలో జరిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకుల చర్చా వేదికలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ జిల్లాలో ఏ ప్రజా ప్రతినిధి అయిన బీసీ ఓట్లతోనే పదవుల్లోకి ఎక్కాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. ఈ తరుణంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు రాజకీయంగా ఆర్థికంగా ఎదుగుతుంటే అగ్రకుల దురహంకారంతో మరి ఎదుగుదలను అడ్డుకోవాలని చూస్తే మేము ఊరుకోమని వారన్నారు. ఇదే కోవలో ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ భూములను కబ్జా చేసి వేధించడం సరికాదన్నారు. వేలకోట్లకు పడగలెత్తి భూ అక్రమాలకు పాల్పడుతూ బీసీ నాయకుడైన ఆదినారాయణ యాదవ్‌ను వేధించడం ఎంత మేరకు సమంజసం అన్నారు. రాజకీయ క్రీడలో భూ దందాలు అక్రమాలు పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారంతో మీరు చేసే దౌర్జన్యాలు మాను కోకపోతే రాజకీయంగా తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు. గుడ్డ మరి ఆదినారాయణ యాదవ్‌కు మద్దతుగా ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల నాయకులు, హంపా వతి గోవిం దు, శ్రీరాములు, మనోహర్, జన బలం భాష, బుడగ జం గాల సంఘం నాయకులు అంజి, దాసిగానిపల్లి కుల్లాయప్ప, ఐఎంఎం భాష, వెంకటకృష్ణ, ఆదినారాయణ, లాలు నాయక్, గోవింద నాయక్ విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకుల చర్చా వేదికలో పాల్గొన్న నాయకులు

# వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు పంపిణీ



శింగనమల, జూన్ 3 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయబడునని ఆర్డిఓ కేశవనాయుడు పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండల కేంద్రంలోని రేషన్‌షాపు-28 పరిధిలో, సలకం చెరువు గ్రామంలో రేషన్‌షాపు-18 పరిధిలో 65 సంవత్సరాల పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య, చౌకధాన్యపు డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

◄ వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఆర్డిఓ కేశవనాయుడు

# కూడేరులో నీటి సమస్యను తీర్చిన ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్

కూడేరు, జూన్ 3 ప్రభాతవార్త

కూడేరు గ్రామంలో పయ్యావుల శ్రీనివాసులు, ఆర్థికశాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు సర్పంచ్ మీనుగ లలితమ్మ విజ్ఞప్తి మేరకు గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను గంటల వ్యవధిలోనే తీర్చడం కోసం మంచినీటి బోరును వెంటనే వేయించి కూడేరు గ్రామస్తులను వెంటా డుతున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. సోమవారం రాత్రి సంగమేశ్వర కాలనిలోని పెద్దమ్మ దేవాలయం దగ్గర బోరు వేయడంతో మూడు ఇంచుల నీరు పడడంతో గ్రామస్తుల ఆనందానికి అవధుల్లేవు. నీటి సమస్య ఉందని అడిగిన వెంటనే పరిష్కారం చూపిన సందర్భంగా ప య్యావుల బ్రదర్స్‌కు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరికి సర్ప ంచ్ లలితమ్మ, జయప్రకాష్ గౌడ్, బాట వెంకటేష్, గొల్ల వెంకటేష్, భాస్కర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అంకె ఎర్రిస్వామి, శ్రీధర్ నాయుడు, బొమ్మయ్య, ముని, సన్న, బాటా ఈశ్వరయ్య, రమేష్ కూడేరు గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



బోరును వేస్తున్న దృశ్యం

# నషా ముక్త్ భారత అభియాన్‌పై అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, జూన్ 3 ప్రభాతవార్త

నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళ వారం అశోక్‌నగర్‌లోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థలో, జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్‌ల సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. మత్తు పదార్థాల వినియో గం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు సున్నితమైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని వక్తలు పేర్కొన్నారు. డా.విశ్వనాథ్‌రెడ్డి, మానసిక వైద్య నిపుణులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో హను మంతు, ఈగల్ కమిటీ మెంబర్ పాల్గొని మత్తు పదార్థాలు వాడినట్లైతే తీసు కునే చర్యలు, విధించే శిక్షల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగ ంగా కబడ్డీ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.


**UNION BANK OF INDIA**
**Bank Street, Guntakal Branch.**

**PUBLIC NOTICE**

Notice is hereby given that the **documents bearing Original Sale Deed 45/2009 dated 16.01.2009** executed between **Mr. K Chandra Sekhar and Mr. K Prabhakar Naidu and Registered Gift deed bearing doc No 2517/2008 dated 30.10.2008** executed between **Mr. K Rangaiah and Mr. K Prabhakar Naidu.** The Documents were deposited for Home loan at **Union Bank of India, Guntakal Branch, Bank Street** registered at SRO Guntakal, Andhra Pradesh has been misplaced and not traceable yet. The report of the same has been lodged at the Guntakal I town Police Station on 24.04.2025 wide report No. MLD012500521307. And the same is certified by Police Dept dated 31.05.2025.

If Found, kindly inform to Mr. Manjunath B, Branch Manager, Union Bank of India, Bank Street, Guntakal Branch Mobile No 8495012112.

**DESCRIPTION OF LOST/MISPLACED ORIGINAL DOCUMENTS**

All that Piece and parcel of the sale deed 45/2009 dated 16.01.2009 and Gift Deed 2517/2008 dated 30.10.2008 of D.No.9/371, Asst No 4922, H.S.C. No 3723,8713,8714, ward No 9, Sy no 154, Guntakal Municipality area , Thimmanacherla Gram Polam, Guntakal, Anantapur Dist, Andhra Pradesh.

**Sd/- Union Bank of India, Regional Office Anantapur.**

# 65 ఏళ్లు పైబడినవారు, దివ్యాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే రేషన్ అందించాలి

## - కొవ్వూరునగర్‌లోని ప్రభుత్వ చౌక దుకాణాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



రేషన్ అందచేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 3 ప్రభాతవార్త

65 సంవత్సరాలు పైబడిన వారు, దివ్యాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దనే సరుకులు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని కొవ్వూరునగర్‌లో వున్న 6వవార్డు ప్రభుత్వ చౌక దుకాణం పరిధిలో 65 సంవత్సరాలు పైబడిన వారు, దివ్యాంగులు, మంచానికి పరిమితమైన కార్డుదారులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎస్.తాజున్‌బీ అనే కార్డుదారురాలి ఇంటి వద్దకు వెళ్లి సరుకులను జిల్లా కలెక్టర్ స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా కార్డుదారురాలితో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు ప్రభుత్వ చౌక దుకాణం దగ్గరకు వెళ్లారా, వీఆర్ఓ వచ్చి మీకు సరుకులు అందిస్తామని చెప్పారా, ఏ సమయానికి ఇంటి వద్దకు వచ్చి చెప్పారు, చౌక దుకాణం నుండి సరుకులు తెచ్చుకోవడంలో ఇబ్బందులు వున్నాయా, రేషన్ బియ్యం నాణ్యత బాగుంటుందా, అన్నం వండారా, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చౌక దుకాణాల్లో సరిపడా సరుకులు అందుబా టులో వున్నాయని, కార్డుదా రులు ఎవరు భయాందోళన చెందరాదని, ఈ విషయం కార్డుదారులకుతెలియచే యాల న్నారు. ప్రతి నెలా 1వ తేదీ నుండి 5వ తేదీ లోపల 65 సంవత్సరాలు పైబడిన కార్డు దారు ల ఇంటి వద్దకే వెళ్లి ఎఫ్‌పి షాప్ డీలర్లు కేటాయించిన సరుకులు అందచే యాలన్నారు. రేషన్ సరుకులు పంపిణీ సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరికుమార్, సిఎస్‌డిటి రామ కృష్ణ, చౌక దుకాణం డీలర్ లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# చౌక ధాన్యపు డిపోలు తనిఖీ చేసిన డిపిఓ



కార్డుదారులతో మాట్లాడుతున్న డిపిఒ నాగరాజునాయుడు



ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డును పరిశీలిస్తున్న డిపిఒ

అనంతపురం కలెక్టరేట్, జూన్ 3 ప్రభాతవార్త

జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజనాయుడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం వడ్డుపల్లి, ఉంతకల్ గ్రామపంచాయతీ, బొమ్మ నహల్ మండలంలో వున్న రేషన్‌షాపులను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బియ్యం రేషన్ షాపుల్లో పంపిణీ జరిగేలా చూడాలని, వృద్ధులు, దివ్యాంగులకు ఇంటిదగ్గరే రేషన్ బియ్యం అందించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని డిపిఓ కార్యాలయం లోని తన ఛాంబర్‌లో ఆయన ప్రభాతవార్తతో పలు విషయాలను వెల్లడించారు. రాయదుర్గం మం డలంలోని నాగిరెడ్డిపల్లి ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డుతో పాటు బొమ్మనహాల్ మండలంలోని శ్రీధరఘట్ట పంచాయతీ, ఉంతకల్ పంచాయతీలో వున్న సచివాల యాలు, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లలను డిఎల్‌పిఓతో కలిసి సందర్శించి వాటి పనితీరు గురించి ప్రజలును అడిగి తెలుసుకు న్నామన్నారు. అలాగే ఉంతకల్‌లోని ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ పనితీరు బాగుందని పంచాయతీ కార్యదర్శిని, గ్రామ సర్పంచును అభినందించామన్నారు. అలాగే నాగిరెడ్డిపల్లి పంచాయతీ మరియు ఉద్దేహాళ్ గ్రామ పచాయ తీలలో పారిశుధ్యం పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులను హెచ్చరి ంచామన్నారు. పంచాయతీ పరిది లోని పన్ను వసూళ్లపై సూచనలు ఇస్తూ త్వరితగతిన పన్ను వసూలు పూర్తి చేయాలని ఆదేశించారు. చెత్తను ప్రతిరో జు ఇంటింటి నుండి సేకరిం చాలని, ప్రతి గురువారం ఆ ఎరువును విక్రయించడం, క్లాప్ మిత్ర వేతనాలు గురిం చిన అంశాలపై డిప్యూడి ఎంపిడిఓ, పంచాయతీ సెక్రటరీలకు పలు సూచన లు ఇవ్వడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరా జునాయుడు తెలిపారు.

# కె.ఎస్.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమం

## - ఆకట్టుకున్న ఎన్.సీ.సి విద్యార్థుల యోగాసనాలు

## - యోగాసనాలతో జీవితమే ఆనందదాయమన్న ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యలత





యోగాసనాలు వేయిస్తున్న ప్రిన్సిపాల్, యోగా టీచర్లు





యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డైరెక్టరేట్ ఆఫ్ కాలేజ్ గేట్ ఎడ్యుకేషన్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ సంయుక్తంగా స్థానిక కెఎస్ఎన్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా మంగళవారం నిర్వహించారు. ఎన్‌సిసి విద్యార్థుల యోగాసనాలు ఎంతో ఆకట్టుకున్నాయి. రిటైర్డ్ లెక్చరర్ యోగ మాస్టర్ డాక్టర్ కె.వి రమణ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేసి సత్యలత కూడా యోగాసనాల కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు యోగాసనాల వల్ల కలిగే మేలు గురించి వివరించారు. ఈ కార్య్ర కమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతరులు, బోధనేతర సిబ్బంది మంది పాల్గొన్నారు. యోగా వల్ల రోగాలు దూరమై మనిషి సంపూర్ణం గా, ఆరోగ్యంగా మనశ్శాంతిగా, హాయిగా జీవిస్తాడని, జీవనశైలితో పా టు ఆయు ష్షు పెంచుకోవడానికి యోగా ప్రధానమైనదిగ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెసి. సత్యలత పేర్కొన్నారు. విద్యా ర్థులు క్రమం తప్పకుండా యోగా సనా లను అలవాటు చేసుకోవాల్సి న అవస రం ఎంతైనా ఉందని, వాటి వల్ల ఎ న్నో ఉపయోగాలు ఉన్నాయని ఆమె వివరించారు. అనంతపురం లోని ఆర్టీవో ఆఫీస్ సమీపంలో ఉన్న కె.ఎస్.ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యో గపై అవగాహన సదస్సు జరిగి ంది. ఈ సద స్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ కేవీ. రమణ హాజరై యూనెస్కో ఐక్య రాజ్యసమితి మన యోగాను గుర్తించి ందని వెల్లడించారు. అదేవిధం గా ప్ర పంచ దేశాలకు యోగాను పరి చయం చేసిన ఘనత మన భార తదేశానిదే అని ఆయన గర్వంగా చెప్పారు. యోగాని సాధన చేయడం వల్ల జీవన విధానంలో అనారోగా ్యనికి గురికాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనసును నియంత్రిం చుకో వడానికి రోగాల నుండి శరీరాన్ని కాపాడుకోవడానికి యోగ ఎంతో అవసరం అన్నారు. ఎప్పటికప్పుడు ఆలోచన విధానాన్ని సరైన దారి లో పెట్టు కోవడానికి మార్పుకి నాంది యోగా అని తెలియజేయజేశారు. సంద ర్భంగా రిటైర్డ్ లెక్చరర్ రవణ, కళాశాల ప్రిన్సిపల్ సత్యలతలు యోగాసనాలు చేసి రోగాల్ని ఎలా నయం చేసుకోవ చ్చని వాటి ఉపయోగా లుల్ని చూపిం చడం విశేషం. ఈ కార్యక్రమంలో బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సత్యలత


# అక్రమం..కట్టలు తె(ఎ)ంచుకుంటోంది..!



దీనస్థితికి దిగజారుతున్న రిజర్వు కొండ



ఉనికిని కోల్పోతున్న ఊరగుట్ట



పారిశ్రామిక పెట్టుబడిగా మారుతున్న చెరువు కట్ట మట్టి

**మొదటిపేజి తరువాయి...** నెత్తిన రూ. కోట్ల భారం మోపి జేబులు నింపుకుంటున్న అక్రమార్కు లకు గ్రావెల్ తరలించడంలోనూ రెవెన్యూ, జలవనరులు, గనుల శాఖ అధికారులు వంత పాడుతున్నారు. ఃఅక్రమం..కట్టలు తెంచు కుంటోంది..! రాయలచెరువు సమీపంలోని రిజర్వు కొండ, ఊరగుట్టల నడుమ 525 ఎకరాల విశాలమైన ప్రాంతా న్ని గుర్తించిన శ్రీకృష్ణదేవరాయల నాటి పాలకులు ఈ చెరువును నిర్మించారని చెబుతుంటారు. ఈ రెండు కొండల పటిష్ఠతను గుర్తించి వాటి మధ్యన దాదాపు 750 మీటర్ల పొడవుతో పటిష్టమైన కట్టను నిర్మించారు. అయితే గత 15 ఏళ్లుగా ఈ చెరువుపై కన్నేసిన అక్రమార్కులు ధ్వంసరచనకు శ్రీకారం చుట్టారు. రోడ్డు గ్రావెల్‌కు, స్థిరాస్తి వ్యాపారాలకు, పరిశ్రమల ఏర్పాటుకు ఈ చెరువుకు రక్షణగా ఉన్న రిజర్వు కొండ, ఊరగుట్టల మట్టి అనుకూలమైనది నాణ్యమైనది కావడంతో అక్రమార్కులు కన్నేశారు. గతంలో గుత్తి-తాడిపత్రి రహదారి నిర్మాణానికి కొందరు కొల్లగొడితే, ఇప్పుడు పలు అవసరాలకు ఈ చెరువును అవకాశంగా మార్చుకున్నారు. ప్రభుత్వానికి క్యూబిక్ మీటరు(1.68 టన్నులు)కు రూ.64 వంతున 1 యూనిట్ (4టన్నులు లేదా2.38క్యూ.మీ)లకు రూ. 152.32 లు చెల్లించాలి. ఆ లెక్కన ఒక్కో టిప్పరుకు(8 యూనిట్లు లేక 32 టన్నులు)రూ.1,218 లు పైగా ప్రభుత్వానికి చెల్లించాలి. రిజర్వు కొండ, ఊరుగుట్టల్లోని గోతులను పరిశీలిస్తే 30 వేల యూనిట్లకు పైగా గ్రావెల్‌ను అక్రమంగా తవ్వి తరలించినట్లు తెలుస్తోంది. అంటే 12,605 క్యూబిక్ మీటర్ల గ్రావెల్‌కు రూ. 8 లక్షలకు పైగా ప్రభుత్వానికి చెల్లించాల్సి న మినరల్ రాయల్టీకి గండికొట్టారు. అంతేగాక టిప్పరు(8 యూ)(32 టన్నులు) వంతున 3,700 ట్రిప్పులకు పైగా తరలించి ట్రిప్పుకు రూ. 4 వేల వంతున యంత్రపు బాడుగ, టిప్పరు బాడుగ పోనూ రూ. కోటి పైగా అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నట్లు చర్చ సాగుతోంది. ఒండ్రుమట్టిలో రూ. 1.8 కోట్లు, గ్రావెల్‌లో రూ. కోటి అక్రమార్కులు సొమ్ము చేసుకోవడమే గాక ప్రభుత్వానికి రూ. లక్షల్లో రాయల్టీకి నామం పెట్టినా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. ఎవరైనా పేదలు సహజ కాలువల్లోని మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తుంటే వెంటనే అక్కడ వాలిపోయే రెవెన్యూ, గనుల శాఖ అధికారులు చెరువు చుట్టూ భారీ యంత్రాలతో మట్టితవ్వకాలు పట్టపగలే సాగిస్తున్నా అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. నిలువరించాల్సి న గనుల శాఖ కునుకు తీస్తోంది. అడ్డుకట్ట వేయాల్సి న జలవనరుల శాఖ తాము పరిశీలనకు వచ్చినప్పుడు అక్రమార్కులు మేల్కొని తాత్కాలిక విరామమిచ్చినట్లు నటిస్తుంటే అదే నిజమనుకొని ఎక్కడా ఏమీ జరగలేదని బుకాయిస్తూ ఉన్నతాధికారులను మభ్యపెడుతోంది. ఇలా పలు రకాలుగా చెరువులోనూ, చెరువు చుట్టూ అక్రమార్కులు విధ్వంసం సృష్టిస్తూ చెరువు ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చి రాయల'చెరువు'ను ముంచెత్తేలా పాపం మూటగట్టుకుంటున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువు మునకతో భవిష్యత్తులో రాయలచెరువు కేరళలోని మరో వయనాడ్‌లా కాకుండా జాగ్రత్త వహించాల్సి న బాధ్యత అటు అధికారుల పైనా ఇటు గ్రామస్థులపైనా ఎంతైనా ఉంది. ఈ విషయంపై అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకొనిపోగా తవ్వకాలు జరుగుతున్న ప్రదేశం తమ పరిధిలోనిదా కాదా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలుపగా, గనుల శాఖ అధికారులను సంప్రదించే ప్రయత్నం చేయగా స్పందనే కరవైంది. ఇక రెవెన్యూ అధికారులు తమ కళ్లెదుటే అక్రమాలు జరుగుతున్నా పట్టించుకునే తీరికలేని పరిస్థితి దాపురించింది. జిల్లా స్థాయి అధికారులైనా దీర్ఘకాలిక ప్రయోజనం కల్పించే ఈ చెరువు పరిరక్షణపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# వెన్నుపోటు అనే పదానికి బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డే

## - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జూన్ 3 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెన్నుపోటు అనే పదానికి అసలైన పేటెంట్ వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, వైసీపీ పార్టీ నాయకులకు దక్కుతుంది అని జగన్ రెడ్డి వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ అని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. నేడు (మంగళవారం) రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వెన్నుపోటు దినం నిర్వహిస్తుండడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 2019-24 మధ్యలో జగన్ రెడ్డి చేసిన అర్థక విధ్వంసం గురించి ప్రజలకు తెలియదా ఇప్పుడు వైసీపీ నాయకులు ఆర్థిక పరిస్తితులపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు వైసీపీ పార్టీని భూస్థాపితం చేసి 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదన్నారు. మద్యం, క్వార్జ్, ఖనిజం కేసుల్లో వైసీపీ వారు ఉన్నందున ఆ కేసుల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే వెన్నుపోటు దినం డ్రామాలు నిర్వహిస్తున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో అరాచకాలు, ఎన్నో వేధింపులతో ప్రజలు భయభ్రాం తులకు గురయ్యారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఏడాదిగా ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడుకుంటున్నారన్నారు. జగన్ హయాంలో సంక్షేమ పథకాలకు వెన్నుపోటు పొడిచి ఆ నిధులను దారి మళ్లించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రోడ్లు, మౌళిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నది కానరావడం లేదా అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతుంటే ప్రజలు ఆశీర్వదిస్తున్నారన్నారు. చిత్తుగా ఓడినా వైసీపీ ఈ ఏడాదిలో బాధ్యతగా వ్యవహరించి ప్రజల పక్షాన పోరాడిన దాఖలాలు లేవన్నారు. ఆ పార్టీకి కూటమి ప్రభుత్వం ఆ అవకాశం కూడా ఇవ్వలేదన్నారు. ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయ ంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ తీసుకునే అవకాశం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. వికలాంగులకు, 65 ఏళ్ళు దాటిన వృద్ధులకు ఇంటికి వెళ్ళి రేషన్ ఇస్తు న్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 3 వేల పెన్షన్‌ని ఒకేసారి 4వేలు చేసి ప్రతి నెల ఉదయం 8 గంటలకల్లా ఇంటి వద్దనే అందిస్తున్నది కనపడ టం లేదా మీకు అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి సహకారంతో అభివృద్ధి వైపు పరుగులు తీస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే వెంటనే మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు, మూడు ఉచిత గ్యాస్ సిలిం డర్లు, గుంతల రోడ్లు పూడ్చివేత ఇలా చెబుతూ పోతే 70శాతం హామీల్ని నెరవేర్చామన్నారు. కానీ అసలు హామీలేవి నెరవేర్చలేదంటూ ప్రజల మనసులో అబద్ధాన్ని నాటే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రజల కిచ్చిన ఎన్నో హామీలను తుంగలోకి తొక్కారు. మద్య పాన నిషేధం, మెగా డీఎస్సీ, అన్నక్యాంటీన్లు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు, అమ రావతి విషయంలో ఇలా అన్నింటా వెన్ను పోట్లు పొడిచింది వైసీపీనేని ప్రజలందరికీ తెలుసునని ఆమె విమర్శించారు.

# వర్షాకాలంలో అనుకోని విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ పిఎస్ చేతన్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చిత్రంలో జిల్లా ఎస్పీ రత్న, జెసి అభిషేక్ కుమార్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులు

శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:

వచ్చే మూడు నెలలపాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికార యంత్రాంగం అన్ని విధాల సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాబోయే మూడు నెలల కాలంలో జిల్లాలో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అనుకొని విపత్తులు సంభవిస్తే ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ వీ.రత్న జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు మూడు నెలల కాలంలో వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకూడదని స్పష్టం చేశారు. అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలే కాకుండా, ఒకవేళ ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే, ఆ తరువాత చేపట్టాల్సి న చర్యలపై కూడా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. దీనికోసం అన్ని శాఖలు క్షేత్రస్థాయిలో పర్యటించి, మూడు రోజుల్లోగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. సన్నద్ధతపై ఆర్‌డిఓలు వారానికిసారి తమ డివిజన్‌లో సమీక్ష నిర్వహించి నివేదికను అందించాలని సూచించారు. నీటి పారుదల శాఖ అధికారులు జిల్లాలో వర్షాల కారణంగా చెరువులకు, కాలువలకు ఎక్కడా గండి పడకుండా చూడాలని, దీనికోసం ముందుగానే వాటిని పరిశీలించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ చెప్పారు.

నీటి పారుదల శాఖ ట్యాంకుల నీటి మట్టాల నివేదికలను ప్రతి 3 రోజులకు ఒకసారి నివేదికలు తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.మండల స్థాయిలో ఎంపిడిఓ, తాహసీల్దార్, నీటిపారుదలశాఖ ఏఈలు కమిటీగా ఏర్పాటై, క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. గండి పడే అవకాశం ఉన్నచోట తగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. మున్సి పల్ ప్రాంతాల్లోని అన్ని రోడ్లు, డ్రైన్లను పరిశీలించాలని, లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే రోడ్లు కొట్టుకుపోయి ప్రజలు ఇబ్బంది పడకుండా, ట్రాఫిక్ కు అంత రాయం కలగకుండా చూడాలని అన్నారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకు ండా చూడాలన్నారు. త్రాగునీరు, పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. పంచాయితీ రాజ్ శాఖ అధికారులు గ్రామాల్లో ప్రతిరోజూ పారిశుధ్య పనుల ను నిర్వహించాలని, దోమలు విజృంభించకుండా చూడాలని ఆదేశి ంచారు. ముఖ్యంగా ఈ సీజన్‌లో మలేరియా, డెంగీ, విష జ్వరాలు విజృం భించే అవకాశం ఉందని, దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహ ణపై పంచాయితీ కారర్యదర్శు లు, ఈఓపిఆర్డి లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వైద్యా రోగ్య శాఖ అధికా రులు వ్యాధులు విజృంభిం చకుండా తగిన చర్యలు తీసు కోవాలని చెప్పారు. అన్ని రకా ల మం దులను ముందు గానే సిద్ధంగా ఉంచాలన్నారు. అవస రమైతే వైద్య శిబిరాలను నిర్వహిచేం దుకు సైతం సిద్ధం కావా లన్నా రు. నిరంతరం వైద్య పరీక్షలను నిర్వహించాలని, ఆశా, ఏఎం ఎంలు ప్రతిరోజూ గ్రామాల్లోకి వెళ్లి ప్రజల ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేయాలని ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫర అధికారులు వర్షాకాలంలో త్రాగునీరు కలుషితం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీటి కొరత తలెత్తకూడదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలని, ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభం చేయాలని సూచించారు. చేతి బావుల వద్ద పరి సరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలన్నారు. వర్షాలు, ఈదురు గాలు ల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, స్థంబాలు నేలకొరగడం, వైర్లు తెగిపోవడం, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోవడం తదితర ప్రమాదాలు నివా రించేం దుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. దీనికోసం ముందుగానే గ్రామాల్లో పర్యటించి పాడైన విద్యుత్ స్తంభాలను, వేలాడే వైర్లను గుర్తించాలని సూచించారు వర్షాలవల్ల ప్రమాదా లు జరగకుండా సిద్ధంగా ఉండటంలో రెవెన్యూ శాఖది కీలక పాత్ర వహించాలని, పిడుగుల బారిన పడకుండా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని చెప్పారు. కల్వర్టులు, వంతెలన వద్ద నీటి ప్రవాహం వల్ల ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు, హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల భవనాల దుర్బల నిర్మాణాలను గుర్తించి, ఆ వివరాల నివేదికను సమర్పించాలి. సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణ రెడ్డి డిఎం హెచ్ ఓ ఫిరోజ్ బేగం, డిపిఓ సమత, డిఆర్డిఏ పిడి నరసయ్య, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సుబ్బా రావు, చంద్రశేఖర్, పద్మావతి, సుభదాస్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ అక్రమార్కుడు ఆదినారాయణే...

**మొదటిపేజి తరువాయి...** మండలం సోమగుట్ట ప్రాంతంలో 50 ఎకరాలకు పైచిలుకు ప్రభుత్వ భూమిని అమాయక రైతుల నుంచి దౌర్జన్యంగా ఆక్రమించుకుని ఆ రైతులను మోసగించింది వాస్తవమా కాదా? ఆదినారాయణ చేసిన ఈ భూ అక్రమాలపై సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రెవిన్యూ శాఖ మంత్రి కి ఈ విషయంపై ఫిర్యాదు కూడా చేశారు.అదేవిధంగా అడివి బ్రాహ్మణపల్లికి చెందిన బాధిత గిరిజన రైతులు ఎస్టీ సంఘాల నాయకులు ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఆదినారాయణ భూ అక్రమ లపై ఫిర్యాదు చేశారు. ఈ భూ అక్రమాలపై రెవెన్యూ అధికారులు విచారణ కూడా చేశారు. ఇవి నిజమే అని రెవెన్యూ అధికారులు నివేదికలో అందించిన మాట వాస్తవమా కాదా? బాధిత కుటుంబాలు ఈ విషయాన్ని ముదిగుబ్బలో ఈ ఆదినారాయణ పై ఎస్సీ ,ఎస్టీ, కేసు కూడా నమోదయింది. ఇది వాస్తవమా కాదా? ఇన్ని అరాచకాలు భూకబ్జాలు చేసి వందలాది ఎకరాలు అమాయక రైతుల భూములను ఆక్రమించి వారిని మోసం మోసగించి ద్రోహం చేశాడు. ఎంతోమంది అమాయక రైతుల ను మోసగించి ఎంతో మానసిక క్షోభకు గురిచేసిన ఆదినారాయణ ను సపోర్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని నాపై ఆరోపణలు చేస్తున్న సంఘాల నాయకులను అడుగుతున్నా .ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న భూములు ఆక్రమించినట్లు ఈ వ్యక్తుల ఆరోపణ చేస్తున్నారు. నేను భూములు ఆక్రమించి ఉంటే ప్రభుత్వం ద్వారా సిట్ ఏర్పాటు చేసి వాటిపై విచారణ చేసి నిజా నిజాలు నిగ్గు తేల్చి న్యాయం చేయాలని కోరుతున్నాను. తప్పు చేయాల్సి న అవసరం నాకు లేదు. నీతిగా ఉంటా .నిజాయితీగా ఉంటా కాబట్టి దీనిపై ప్రభుత్వం పూర్తి విచారణ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని ,రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. సిట్టింగా జడ్జి లేదా సిట్ తో ఏర్పాటుచేసి ఈ ఆదినారాయణ భూ అక్రమాలపైన నాపై చేసిన భూ అక్రమాల పైన విచారణ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా..అంతేకాకుండా ఆదినారాయణ తో పాటు అదే కులానికి చెందిన ప్రభాకర యాదవ్ కు ఇదే భూమిని అగ్రిమెంట్ చేసి రిజిస్ట్రేషన్ చేయకుండా ప్రభాకర్ కు మోసం చేసిన ఇతను నీతులు చెబుతూ ఇతరులను తన స్వార్థానికి వాడుకుంటున్నాడు. ఈ విషయాన్ని మీరు ఆదినారాయణ ను ఎందుకు నిలదీయడం లేదో నాకు అర్థం కావడం లేదు. ఒక బీసీ బిడ్డ ప్రభాకర్ యాదవ్ కు తీవ్ర అన్యాయం చేసిన ఆదినారాయణ ఈ విషయాన్ని దాచిపెట్టి ఇతర కులాల సంఘాల నాయకులను రెచ్చగొట్టడం న్యాయమేనా ? అని టిడిపి నేత మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# కూటమి మోసాలను ఎండకట్టేందుకే వెన్నుపోటు దినం



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్య

**మొదటిపేజి తరువాయి...** 365 రోజుల్లో ఒక్కహామీ నెరవేర్చని ప్రభుత్వం 2024 జూన్ 4న అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్‌తో పాటు మరో 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఏడాది గడిచినా ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదన్నారు. అధికారంలోకి వచ్చాక వైసిపి కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు గల్లంతవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ప్రభుత్వం శాశ్వతం కాదని, ప్రజల తీర్పే శాశ్వతం అవుతుందన్నారు. వెన్నుపోటు దినం - ప్రజా గళానికి వేదిక బుధవారం జరగనున్న వెన్నుపోటు దినం కేవలం నిరసన కార్యక్రమం కాదని, అది హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజల గళమని పేర్కొన్నారు. హామీల అమలుపై కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావునా పెనుకొండ నియోజకవర్గం, వివిధ మండలాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా కదిలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవ ంతం చేయాలని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాలే జయరాం నాయక్, జిల్లా ఉపాధ్య క్షు లు నార్సింపల్లి రఘురా మిరెడ్డి, సీనియర్ నా యకులు పోతుల రామకృ ష్ణారెడ్డి, పాల సముద్రం ఫకృద్దీన్, అశ్వర్థరెడ్డి, రాజారెడ్డి, నార్సింపల్లి హరినాథ్‌రెడ్డి, సాయికృష్ణ, ఎంపిటిసి శేఖర్, సర్పంచు అంజి, రాణా ప్రతా ప్‌సింగ్, ఓబుల్‌రెడ్డి, జయ చంద్రారెడ్డి, అశోక్‌రెడ్డి, భక్తర్, సంపత్‌కుమార్, ఓబుల్‌కుమార్, గుడిసె నాగరాజు, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏం చేసిందని సంబరాలు చేసుకుంటారు..?

**మొదటిపేజి తరువాయి...** కూడా అందించలేదన్నారు. గతంలో ఇంటి వద్దకే రేషన్ అందిస్తుంటే ఈరోజు మళ్లీ రేషన్ దుకాణాల వద్దకు ప్రజలను పిలిపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.. ఓవైపు అమరావతి అంటూ మరోవైపు అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతాలకు ద్రోహం చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రజలకు ఏమి చేయకుండా అన్ని తానే చేశానని మళ్లీ మాటలు చెప్పుకుంటున్న చంద్ర బాబుకు బుద్ధి చెప్పే విధంగా వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు శైలజనాథ్ తెలిపారు. వైసీపీ ఆధ్వర్యంలో నాలుగో తేదీన జరిగే నిరసన కార్యక్రమాలు అన్ని శాంతియుత పద్ధతుల్లో జరుగుతాయన్నారు. ఆయా నియోజకవర్గాల్లో వైసిపి కార్యకర్తలు, నాయకులు ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.